జనంలో ముత్తంశెట్టి.. జాడలేని గంటా..!

- ఐదేళ్లు మంత్రిగా నియోజకవర్గానికి గంటా చేసింది శూన్యం
- భూ ఆక్రమణలు, కబ్జాలతో భీమిలికి అప్రతిష్ట
- యథేచ్ఛగా రెచ్చిపోయిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు

- గత ఐదేళ్లూ నిత్యం జనంలోనే ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు
- రూ.2 వేల కోట్ల రూపాయలతో నియోజకవర్గం అభివృద్ధి
- అవినీతి రహితంగా ఇంటింటికీ సంక్షేమ పథకాల పంపిణీ
- ప్రత్యక్షంగా పర్యవేక్షించి అర్హులందరికీ అందేలా చర్యలు

- పిలిస్తే పలికే జన నాయకుడే కావాలంటున్న జనం
- ఎన్నికలప్పుడొచ్చే వలస పక్షులు వద్దంటున్న ప్రజలు
- ముత్తంశెట్టినే ఆశీర్వదిద్దామని చర్చించుకుంటున్న ఓటర్లు

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మరికొద్ది రోజుల్లో ఓటర్లు తీర్పు చెప్పనున్నారు. తీర్పు చెప్పే ముందు సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులతోపాటు తమకు అందుబాటులో వుండే నాయకుడెవరని భీమిలి నియోజకవర్గ ప్రజలు బేరీజు వేసుకుంటున్నారు. టీడీపీ పాలనలో ఐదేళ్లు మంత్రిగా పని చేసి చెప్పుకోదగ్గ పని ఒక్కటీ పూర్తి చేయని గంటా ఒకవైపు... గత ఐదేళ్లలో రూ.2500 కోట్ల విలువ చేసే సంక్షేమ పథకాలు, రూ.2 వేల కోట్లతో అభివృద్ధి చేసిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు మరోవైపు... ఎన్నికల్లో తలపడుతున్నారు. నిత్యం జనంలో వుంటూ గత ఐదేళ్లలో నియోజకవర్గంలోని ప్రతీ గ్రామాన్ని సరాసరిన 16 సార్లుకుపైగా సందర్శించిన వైఎస్సార్ సీపీ అభ్యర్థి... 2014 – 2019 మధ్య కాలంలో కనీసం ప్రజలకు ముఖం చూపించని టీడీపీ అభ్యర్థి... వీరిలో ఎవరిని ఆశీర్వదించాలో ప్రజలు తీవ్రంగా చర్చించుకుంటున్నారు. ముత్తంశెట్టిని గెలిపించుకుంటే మన ఇంటిలోని మనిషిలా అందుబాటులో వుంటారని... గంటాకు ఓటేస్తే కనిపించకుండా పోతారని... గత ఐదేళ్లూ ఆయన ఎక్కడ వున్నారో భీమిలి ప్రజలకు తెలియదని... పోనీ గెలిపించిన విశాఖ ఉత్తర నియోజకవర్గ ప్రజలకూ ఆయన ఐదేళ్లలో ఒక్కసారి కూడా ముఖం చూపించలేదని చర్చించుకుంటున్నారు. ఎన్నికలప్పుడు డబ్బు మూటలతో వాలిపోయే రాజకీయ వ్యాపారులను కాకుండా... ప్రజలకు నేనున్నానంటూ భరోసా కల్పించే ముత్తంశెట్టినే ఆశీర్వదిస్తే అందరికీ మరింత మేలు జరుగుతుందని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. – తగరపువలస


లబ్ధిదారులకు చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు (ఫైల్)


ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు హయాంలో పూర్తయిన చిట్టివలస రైతుబజారు


భీమిలిలో ఏర్పాటు చేసిన ఆర్డీవో కార్యాలయం

ఐదేళ్లకోచోట 'గంటా' వారి రాజకీయ వ్యాపారం


గంటా శ్రీనివాసరావు హయాంలో ఆర్టీసీ డిపో నిర్మాణానికి భూమిపూజ చేసి ఏర్పాటు చేసిన బోర్డు


బస్ స్టేషన్ నిర్మిస్తామంటూ అంబేడ్కర్ కూడలిలోని బస్ షెల్టర్ తొలగించిన దృశ్యం

గంటా శ్రీనివాసరావు 2014లో భీమిలి ఎమ్మెల్యేగా ఎన్నికై, మంత్రిగా అవకాశం వచ్చినప్పుడు... విశాఖతోపాటు భీమిలిపై హుద్‌హుద్ పడగ విప్పితే పరామర్శించాల్సిన స్థానంలో ఉండి ఇంట్లో ముసుగుతన్ని పడుకున్నారు. టీడీపీ ఐదేళ్ల పాలనలో రెవెన్యూ అధికారులను, బినామీలను అడ్డం పెట్టుకుని పలు భూకబ్జాలకు పాల్పడ్డారు. ఈ కుంభకోణంలో అప్పటి భీమిలి, విశాఖ రూరల్ తహసీల్దార్లు బలైపోగా పద్మనాభం తహసీల్దార్ తృటిలో తప్పించుకున్నారు. అనంతరం ఇక్కడి రాజకీయ పరిస్థితులు అనుకూలంగా లేవని గ్రహించి 2019లో విశాఖ ఉత్తర నియోజకవర్గానికి మకాం మార్చేశారు. అక్కడి నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక భీమిలి ప్రజల గురించి ఏనాడూ పట్టించుకోలేదు. సాక్షాత్తూ చంద్రబాబు, లోకేష్, భువనేశ్వరి విశాఖ వచ్చినా వారికి కూడా తన దర్శన భాగ్యం కల్పించలేదు. ఇక 'ఉత్తర' నియోజకవర్గ ప్రజలకైతే ఐదేళ్లలో ఒక్కసారి కూడా ముఖం చూపించలేదు. గత ఐదేళ్లలో ఒక్క కార్యక్రమంలో కూడా పాల్గొనలేదు అంటే ఆయన ప్రజలకు ఏ స్థాయిలో అందుబాటులో వుండి... ఏ స్థాయి ప్రజా సేవ చేశారో అర్థం చేసుకోవచ్చు. అలాంటి వ్యక్తి ఇప్పుడు ఎన్నికలున్నాయని డబ్బుల మూటలు పట్టుకుని వలస పక్షిలా భీమిలిలో వాలిపోయారు. ఇలా ఎన్నికలప్పుడు వ్యాపారిలా వస్తే ఏం లాభమని భీమిలి ప్రజలు పెదవి విరుస్తున్నారు.

- గతంలో తగరపువలసలో ఆర్టీసీ కాంప్లెక్స్, డిపో, భీమిలి – మంగమారిపేట తీరాల వద్ద రక్షణ గోడలు, పరదేశిపాలెంలో కల్వర్టు, పాండ్రంగి గోస్తనీ నదిపై వంతెన, అనంత పద్మనాభస్వామి ఘాట్‌రోడ్డు నిర్మాణం పూర్తి, భీమిలి నరసింహ స్వామి ఆలయానికి ఘాట్‌రోడ్డు, భీమిలి మహిళా పాలిటెక్నిక్ కళాశాల నూతన భవన నిర్మాణం వంటి హామీలను గంటా శ్రీనివాసరావు పూర్తిగా విస్మరించారు. చెప్పుకోదగ్గ స్థాయిలో ఒక్క అభివృద్ధి పనీ చేయకపోవడంతో ప్రస్తుతం తూతూ మంత్రంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు.

నిరంతరం ప్రజలకు భరోసా ఇస్తూ..

వైఎస్సార్‌సీపీ నుంచి పోటీలో ఉన్న ముత్తంశెట్టి శ్రీనివాసరావు 2009, 2019 ఎన్నికల్లో గెలిపొంది మూడోసారి భీమిలి ప్రజల ఆశీర్వాదం కోరుతున్నారు. ఈ ఐదేళ్లలో రూ.2,550 కోట్ల విలువైన సంక్షేమ పథకాలు భీమిలి నియోజకవర్గ ప్రజలకు అందించామని, రూ.2 వేల కోట్లతో అభివృద్ధి పనులు చేశామని ప్రచారం చేస్తూ... ఆయా వివరాలతో కూడిన కరపత్రాలను వైఎస్సార్ సీపీ శ్రేణులు ఇంటింటికీ పంపిణీ చేస్తున్నారు. 2009లో తొలిసారి ఎమ్మెల్యే అయిన తర్వాత రూ.600 కోట్లతో ఆయన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారు. 2019లో ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయినప్పటి నుంచి ఇటీవల ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే వరకు నియోజకవర్గంలో ప్రతీ గ్రామాన్ని సగటున 16 సార్లు సందర్శించిన ఘనత ముత్తంశెట్టి శ్రీనివాసరావు సొంతం చేసుకున్నారు. కోవిడ్ రెండు దశల్లోనూ నియోజకవర్గంలో పర్యటించి ప్రజలందరి ఆరోగ్యం గురించి ఆరా తీయడమే కాకుండా నిత్యావసర సరకులు అందించారు. సీఎం వైఎస్ జగన్ దిశానిర్దేశం మేరకు రెండేళ్లపాటు సాగిన గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా నియోజకవర్గంలోని 127 సచివాలయాల పరిధిలో ప్రతి ఇంటి గడప తొక్కి సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై ఆరా తీసినట్టు ప్రజలే చెబుతున్నారు.


ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు చొరవతో భీమిలిలో నిర్మించిన వైఎస్సార్ అగ్రిల్యాబ్ టెస్టింగ్ సెంటర్


సీఎం జగన్ ప్రభుత్వంలో భీమిలిలో ఆధునికీకరించిన కమ్యూనిటీ హెల్త్ సెంటర్

గత ఐదేళ్లలో అభివృద్ధి పరుగులు

గత ప్రభుత్వాల పాలనలో పరిష్కారానికి నోచుకోని పలు సమస్యలను ముత్తంశెట్టి శ్రీనివాసరావు పరిష్కరించి నియోజకవర్గ ప్రజలతో శెభాష్ అనిపించుకున్నారు. ముఖ్యంగా చిట్టివలస జ్యూట్ మిల్లు సమస్యను పరిష్కరించి 6 వేల మందికి పైగా కార్మికులకు రూ.35 కోట్ల బకాయిలు యాజమాన్యం నుంచి ఇప్పించారు.

- చిట్టివలసలో రూ.78 లక్షలతో రైతుబజారు, రూ.74 లక్షలతో రక్షణగోడ, భీమిలి ప్రజల దాహార్తి తీర్చడానికి రూ.1.27 కోట్లతో 350 ఎంఎం పైపులైన్ నిర్మించారు.
- నియోజకవర్గంలోని పశు, పాడి రైతులకు ఉపయోగపడే విధంగా భీమిలిలో రూ.75 లక్షలతో డాక్టర్ వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ అందుబాటులోకి తీసుకొచ్చారు.


సీఎం జగన్ పాలనలో సౌకర్యవంతంగా తీర్చిదిద్దిన భీమిలి – విశాఖ బీచ్‌రోడ్డు

- మధురవాడలో రూ.4.40 కోట్లతో రెండు భారీ డ్రైనేజీలు, కాపులుప్పాడలో రూ.4 కోట్లతో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మించారు.
- తొట్లకొండపై రూ.1.50 కోట్లతో మహాస్థూపాన్ని పునర్నిర్మించి పర్యాటకంగా అభివృద్ధి చేశారు.
- రూ.3.60 కోట్లతో భీమిలి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో వసతులు, రూ.8.21 కోట్లతో 8 పట్టణ ఆరోగ్యకేంద్రాల నిర్మాణం, మరో మూడింటిని ఆధునికీకరించారు.
- రూ.2.68 కోట్లతో నియోజకవర్గంలోని 4 పీహెచ్‌సీలు ఆధునికీకరించారు.
- భీమిలిలో రూ.84 లక్షలతో జమ్మి చెరువు పార్కు, రూ.20 లక్షలతో బీచ్ పార్కు, 12 లక్షలతో పైలాన్ పనులు నిర్వహించారు.
- పద్మనాభంలో రూ.24.54 కోట్లతో రేవిడి – అయినాడ, రెడ్డిపల్లి – శాంతినికేతన్ రహదారి విస్తరణ పనులు జరుగుతున్నాయి.
- పాండ్రంగి గోస్తనీ నదిపై రూ.16.50 కోట్లతో వంతెన పనులు ప్రారంభమయ్యాయి. 1.40 కోట్లతో శ్మశానవాటికల్లో వసతులు కల్పించారు.

కణమాం ఇండస్ట్రియల్ పార్కుతో ఉపాధి

- నాయకులు, ఓటర్లను కొనడమే 'గంటా' రాజకీయం
- చంద్రబాబును ప్రజలు నమ్మే స్థితి లేదు
- సీఎం జగన్‌ది ప్రజా మేనిఫెస్టో
- ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు


ఆనందపురంలో బూత్ కమిటీల ప్రతినిధులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

తగరపువలస : ఆనందపురం మండలం కణమాంలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేయడం ద్వారా యువకులకు ఉపాధి కల్పిస్తానని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. ఆనందపురం ఆరెంజ్ ఫంక్షన్ హాలులో మండల బూత్ కమిటీల సభ్యులతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేసేదే చెప్పడం, చెప్పేదే చేయడం సీఎం వైఎస్ జగన్ నైజమన్నారు. మంచి జరిగితేనే ఓటు వేయండని చెప్పిన దమ్మున్న ముఖ్యమంత్రి సీఎం జగన్ అని కొనియాడారు. 2019లో ఇచ్చిన మేనిఫెస్టోను 99 శాతం అమలు చేసి మళ్లీ అదే ధైర్యంతో 2024 మేనిఫెస్టోను విడుదల చేశారన్నారు. ఆయన నోటి వెంట ఏదైనా మాట వస్తే దానిని అమలు చేసే మంచి మనిషి జగన్ అన్నారు. రూ.2.47 లక్షల కోట్ల సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా అందించారన్నారు. ప్రజలు చంద్రబాబును నమ్మే పరిస్థితి లేదన్నారు. విశ్వసనీయత లేని బాబు వెన్నుపోటు, దగా, మోసానికి ప్రతిరూపమన్నారు. 2014లో రాష్ట్ర ప్రజలను మోసం చేసి ఇప్పుడు మళ్లీ ఓట్ల కోసం వస్తున్నాడన్నారు. ఐదేళ్ల తర్వాత రెడీమేడ్ నాయకుడైన గంటా శ్రీనివాసరావు... ఘట్టమనేని బోస్, పేరం హరిబాబు వంటి రియల్ ఎస్టేట్ మాయగాళ్లతో ఓటర్లు, నాయకులను కొనుగోలు చేయడానికి వస్తున్నారన్నారు. గతంలో వీళ్లు చేసిన దోపిడీని ప్రజలకు వివరించాలన్నారు. వీరి బెదిరింపులు, ప్రలోభాలను తిప్పి కొట్టాలన్నారు. సీఎం జగన్ వస్తే ప్రజలకు లాభమన్నారు. చంద్రబాబు వస్తే జరిగే నష్టం గురించి బూత్ కమిటీల ప్రతినిధులు ఓటర్లకు వివరించాలని కోరారు.

విశాఖ రాజధాని కావాలా..? వద్దా..?

విశాఖ రాజధాని కావాలా..? వద్దా..? అని జనసేన, టీడీపీ నాయకులను నిలదీయాలని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు కోరారు. జూన్ 4 కౌంటింగ్ తర్వాత సీఎం వైఎస్ జగన్ మళ్లీ ముఖ్యమంత్రి అయితే జనసేన, టీడీపీ నాయకులకే ఎక్కువ ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈ ప్రాంతంలో వారికే ఎక్కువ భూములు ఉన్నాయన్నారు. వాటి విలువ అమాంతం పెరుగుతుందన్నారు. అసైన్డ్, డి.పట్టా భూములు విక్రయించుకునే వెలుసుబాటు గతంలో ఏ ప్రభుత్వమూ కల్పించకపోతే సీఎం జగన్ కల్పించారన్నారు. తాను రెండుసార్లు నియోజకవర్గంలో గెలిపించిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులలో కొందరు తనకు, ప్రజలకు నమ్మకద్రోహం చేసి అమ్ముడుపోయారన్నారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మళ్లీ గోడకు కొట్టిన బంతిలా వారంతా తిరిగి వస్తారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బంక సత్యం, జెడ్పీటీసీ సభ్యుడు కోరాడ వెంకటరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, వైస్ ఎంపీపీ పాండ్రంగి శ్రీను, బొట్ట రామకష్ణ, సచివాలయాల కన్వీనర్లు గండ్రెడ్డి శ్రీనివాసరావు, కోరాడ అప్పలస్వామి నాయుడు, బంటుపల్లి మణిశంకర నాయుడు, షిణగం దామోదరరావు, ఎర్రయ్య, చిన రామారావు, కె.చంద్రమౌళి, పాండ్రంగి అప్పారావు, తొమురోతు సత్యం, దవళ నాగేశ్వరరావు, లెంక రాంబాబు, పాండ్రంగి అప్పారావు, చందక లక్ష్మి, సూరిబాబు, పిన్నింటి వెంకటరమణ, కాళ్ల గౌరి, ఇనపకుర్తి కనకరాజు, దొంతల వెంకటనారాయణ, శ్రీను, కోరాడ ముసిలినాయుడు, దొంతల కనకరాజు, చందక అప్పలస్వామి, అప్పలనాయుడు, శంకర్, మేడిశెట్టి రాంజీ, మీసాల పైడిరాజు, కోన శ్రీను, తదితరులు పాల్గొన్నారు.


రాజీనామా చేసిన వలంటీర్లతో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, నాయకులు

ఎన్నికల నిబంధనలకు తిలోదకాలు

తగరపువలస: భీమిలి మండలం మజ్జివలసలో ఆదివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో స్థానిక జెడ్పీ హైస్కూల్ మధ్యాహ్న భోజన పథకం కార్మికురాలు పందిరి గౌరి పాల్గొన్నారు. ఆమె టీడీపీ కండువా వేసుకుని ఇంటింటా ప్రచారం చేస్తున్నట్టు వైఎస్సార్‌సీపీ నాయకులు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు.

- ఆనందపురం మండలం తర్లువాడలో ఆదివారం సాయంత్రం టీడీపీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావు నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో స్తంభం నుంచి నేరుగా విద్యుత్ వినియోగించుకోవడాన్ని స్థానికులు తప్పు పట్టారు. ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ఎన్నికల సంఘంతోపాటు విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని తర్లువాడ పంచాయతీ వాసులు కోరుతున్నారు.

వైఎస్సార్‌సీపీకి శాలివాహనుల మద్దతు


ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు మద్దతు తెలుపుతున్న శాలివాహన సంఘం ప్రతినిధులు

తగరపువలస: ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావును శాలివాహన సంఘం జిల్లా ప్రతినిధులు ఆదివారం కలిసి మద్దతు ప్రకటించారు. సీఎం వైఎస్ జగన్ బీసీలకు అండగా నిలిచి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసినందుకు కృతజ్ఞతగా తాము రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించుకుంటామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ 2వ వార్డు నాయకులతోపాటు శాలివాహన సంఘం జిల్లా అధ్యక్షుడు అరటికోట్ల వెంకటేష్, కార్యదర్శి పెనుగుర్తి సన్యాసిరావు, పొట్నూరు రామచంద్రరావు, జిల్లా కోశాధికారి ఊశెట్టి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

ఇస్కాన్‌లో ప్రత్యేక పూజలు



కొమ్మాది: సాగర్‌నగర్ ఇస్కాన్ మందిరంలో ఆదివారం వారాంతపు పూజల్లో భాగంగా హరేకృష్ణ, హరేరామ నామస్మరణతో ప్రత్యేక పూజలు చేశారు. రాధాకృష్ణులు, సుభద్ర, బలభద్ర, జగన్నాథుడు, సీతారాములు, ఆంజనేయ, నరసింహస్వామి విగ్రహాలను వివిధ వర్ణాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. స్వామి వారి లీలలు, మహిమలను వర్ణిస్తూ భక్తులు భజనలు, గీతాలాపన చేశారు.

ముత్తంశెట్టికి వాకర్స్, సీనియర్ సిటిజన్స్ మద్దతు

పీఎం పాలెం : జీవీఎంసీ ఆరో వార్డులోని శిల్పారామంలో గల జాతర వాకర్స్ అసోసియేషన్ సభ్యులు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు మద్దతు ప్రకటించారు. సీఎం జగన్ పాలన పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. తమ కాలనీలోని పార్కులకు విద్యుత్ సరఫరా, తదితర సమస్యలపై ఫిర్యాదు చేసిన స్వల్ప వ్యవధిలోనే పరిష్కరించారని వాకర్స్ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు వాకర్స్‌ను శిల్పారామంలో ఆదివారం కలిసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమిలి నియోజకవర్గంలో అన్నివర్గాల ప్రజలకూ అందుబాటులో వుండి అభివృద్ధి చేశానన్నారు. సీఎం జగన్ పాలనలో ఐదేళ్లూ అవినీతికి ఆస్కారం లేకుండా లబ్ధిదారులకు నేరుగా సంక్షేమ పథకాలు అందించామన్నారు. టీడీపీ అభ్యర్థి గంటా చుట్టం చూపుగా కూడా నియోజకవర్గ ప్రజలకు ముఖం చూపలేదన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బొత్స ఝాన్సీ లక్ష్మిని గెలిపించాలని కోరారు.

కార్యక్రమంలో రాష్ట్ర నగరాలు కార్పొరేషన్ చైర్మన్ పోతిన శ్రీనివాసరావు, పార్టీ ఆరో వార్డు అధ్యక్షుడు బొట్ట అప్పలరాజు, గాదె రోశిరెడ్డి, పోతిన యల్లాజీ, వంకాయల మారుతీ ప్రసాద్, జామి శివకుమార్, గాయత్రినగర్ అప్పారావు, జాతర వాకర్స్ అసోసియేషన్ సభ్యులు బాబూరావు, ఆదినారాయణ, బి.సత్యనారాయణ, తెర్లి నారాయణ స్వామి, అరవింద్, తైక్వాండో కోచ్ ఆనంద్, షటిల్ యనిట్ సభ్యులు పాల్గొన్నారు.


శిల్పారామంలో వాకర్స్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

- అనంతరం పీఎం పాలెం తులసీనగర్ పార్కులో, ఆఖరు బస్టాప్ సమీపంలోని థీమ్ యోగా పార్కులో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రచారం చేశారు. తుప్పలతో నిండిన స్థలంలో రూ.1.90 కోట్లతో థీమ్‌పార్కును సుందరంగా అభివృద్ధి చేయడం సంతోషకరమని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు మద్దతు తెలిపారు. నాయకులు విశ్వేశ్వరరావు, ఎం.ఈశ్వరరావు పాల్గొన్నారు.

ఎన్నికలప్పుడు వచ్చే 'గంటా'ను నమ్మొద్దు

- విశాఖ 'ఉత్తర' ప్రజలకు ఐదేళ్లలో ఐదుసార్లూ కనిపించలేదు
- ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు
- ప్రచారంలో యాంకర్ శ్యామల, కార్పొరేటర్ ప్రియాంక


వైఎస్సార్ కాలనీ పవన్‌మిత్ర అపార్ట్‌మెంట్‌లో మహిళలకు కరపత్రం అందజేస్తున్న నాయకులు


వైఎస్సార్ కాలనీలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు హారతిస్తున్న మహిళలు

మధురవాడ: ఐదేళ్లకోసారి నియోజకవర్గాలు మారుస్తూ.. ఎన్నికలప్పుడు మాత్రమే కనిపించే టీడీపీ అభ్యర్థి గంటాను నమ్మొద్దని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు కోరారు. గత ఎన్నికల్లో విశాఖ ఉత్తర నియోజకవర్గం నుంచి గెలిచిన తర్వాత ఇప్పటి వరకూ... ఈ ఐదేళ్లలో ఐదుసార్లు కూడా ఆ నియోజకవర్గ ప్రజలకు గంటా ముఖం చూపించలేదన్నారు. అలాంటి నాయకుడిని నమ్మితే ఎన్నికల తర్వాత మళ్లీ కనిపించరన్నారు. జీవీఎంసీ 5వ వార్డు జేఎన్ఎన్‌యూఆర్ఎం వైఎస్సార్ కాలనీ పరిసర ప్రాంతాల్లో ఆదివారం సాయంత్రం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అయితే విశాఖ పరిపాలన రాజధాని అవుతుందని, ఉత్తరాంధ్ర గణనీయంగా అభివృద్ధి చెందుతుందన్నారు. అదాని డేటా సెంటర్‌తోపాటు ఐటీ, ఫార్మా రంగాలు శరవేగంగా అభివృద్ధి చెందుతాయన్నారు. తద్వారా ఈ ప్రాంత యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని గెలిపించాలని కోరారు. ముందుగా మహిళలు గుమ్మడికాయలతో దిష్టితీసి, హారతిచ్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం పవన్‌మిత్ర అపార్ట్‌మెంట్‌కు వెళ్లి అక్కడి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

వైఎస్సార్ సీపీ గెలుపుతో మేలు

అనంతరం యాంకర్ శ్యామల మాట్లాడుతూ మనం వేసే ఓటు ఐదేళ్ల రాష్ట్ర భవిష్యత్‌కి సంబంధించినదన్నారు. ఇచ్చిన మాట మీద నిలబడే నాయకులు కావాలో.. హామీలు ఇచ్చి మరిచిపోయే వారు కావాలో ఆలోచించుకుని ఓటు వేయాలని కోరారు. సీఎం జగన్ గతంలో చెప్పిన హామీలన్నీ నెరవేర్చిన విషయం అందరికీ తెలుసన్నారు. వైఎస్సార్‌సీపీ గెలుపు ద్వారా అందరికీ మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో 6వ వార్డు కార్పొరేటర్ లక్ష్మీ ప్రియాంక, పోతిన సురేష్‌కుమార్, బండారు శివలక్ష్మి, వంకర అప్పారావు, దేవ, చందు, అప్పలరాజు, నాగేశ్వరరావు, జేఎస్ రెడ్డి, కొండమ్మ, శేఖర్, మహేష్‌రెడ్డి, రాధ, అప్పన్న, ఎల్లారెడ్డి, ఎర్రన్న, హేమంత్, తదితరులు పాల్గొన్నారు.

ప్రచార పర్వం


పద్మనాభంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ రాంబాబు, వైఎస్సార్ సీపీ నాయకుడు తాలాడ పద్మనాభం, తదితరులు


పొట్నూరులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బేపల గురునాయుడు, తోనంగి అప్పలనాయుడు, బూసురోతు అప్పారావు, తదితరులు


జీవీఎంసీ 8వ వార్డు తిమ్మాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ లొడగల అప్పారావు, గుడ్ల పోలిరెడ్డి, కోన సింహాచలం, అల్లాడ ఉమామహేశ్వరరావు, చిల్లా శ్రీనివాసరావు, తదితరులు